వర్గీకరణ జరిగే వరకు పోరాటం



పరకాల: మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకుమార్



దామెర: సింగరాజుపల్లిలో కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పరకాల: ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఎంఎస్పీ జాతీయ నాయకులు మందకుమార్ మాదిగ, వేల్పుల సూరన్న అన్నారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న ఎంఎస్పీ జిల్లా స్థాయి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ముఖ్య కార్యకర్త సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు చేపట్టిన మహాసభల్లో భాగంగా జిల్లా స్థాయి సన్నాహక మహాసభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, ఎంఎస్పీ నాయకులు పాముల సుబ్బయ్య, గద్దల సుకుమార్, నియోజకవర్గ ఇంచార్జి అంబలా చంద్రమౌళి, హేమంత్, ప్రేమ్‌కుమార్, ఎంఎస్‌సీ మండల కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దామెరలో..

దామెర: రేపు(శుక్రవారం) పరకాల పట్టణంలో నిర్వహించే ఎమ్మార్పీఎస్ జిల్లా సభను విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జ్ జిల్లెల్ల మురళి పిలుపునిచ్చారు. మండలంలోని సింగరాజుపల్లిలో సభకు సబంధించిన కరప్రతం ఆవిష్కరించారు. మాదిగ, ఉపకులాలకు చెందిన ప్రతీ ఒక్కరూ హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యునివర్సిటీ ఇన్‌చార్జ్ డాక్టర్ వడ్డెపల్లి మధు, మండల కన్వీనర్ గోవిందు కరుణాకర్, నాయకులు వడ్డెపల్లి ఎల్లస్వామి, మొగిలి, మంద స్వామి, కొమురయ్య, రవి, పోచయ్య, బాబు, రాజు, గని, నవీన్, కుమార్, చిరంజీవి, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



శాయంపేట: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

శాయంపేటలో..

శాయంపేట : వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమోదించాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ముక్కెర ముఖేష్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళిలు డిమాండ్ చేశారు. రేపు(శుక్రవారం) పట్టణంలోని మయూరి గార్డెన్‌లో నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు కరపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు పెంబర్తి భరత్‌చంద్ర, మనోజ్, కోటి, చేరాలు, పాల్సన్ పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో..



ఎల్కతుర్తి: మాట్లాడుతున్న గోవింద్ నరేష్

ఎల్కతుర్తి: ఎస్సీ వర్గీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశంలో పరిష్కారం జరగాల్సిన ప్రస్తుత సమస్యల్లో ప్రధాన సమస్య ఎస్సీవర్గీకరణ అన్నారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా రేపు పరకాల పట్టణంలో జరిగే ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా మహాజభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, మహిళలు, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గంగారపు శ్రీనివాస్, నలిమెల నాగరాజు, మాట్ల వెంకటస్వామి, తాళ్ళపల్లి మధు, ఇసంపల్లి రాజు, నవీన్‌చారి, ప్రశాంత్, యాదగిరి, నవీన్, రాహుల్ పాల్గొన్నారు.

ఘనంగా పీవీ జయంతి



పీవీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీచైర్మన్

ఎల్కతుర్తి: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జెడ్పీచైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, జెడ్పీటీసీ రవీందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బీరన్న బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన బీరన్న బోనాలను బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. కురుమ కులస్తులు డోలువాయిద్యాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం బీరన్నకు బోనాలను సమర్పించి పాడి, పంటలు, పిల్లాపాపలతోనే ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీ మాచర్ల మంగమ్మ, కులపెద్దలు సవాసి రమేష్, అమ్మ రవి, రాజు, శ్రీను, శివ, అశోక్, మహేందర్, రంజిత్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యం అవసరం

ఆత్మకూరు: స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని స్వచ్ఛ భారత్ మిషన్ డిప్యూటీ కమిషనర్ రాజారావు కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ –2023లో భాగంగా మండల కేంద్రంలో బుధవారం వ్యక్తిగత ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వాల్‌పైంట్స్, సెగ్రిగేషన్ ప్రిపెర్ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ ఒక్కరు స్వచ్ఛతాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీష్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌కుమార్, ఏపీఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, స్వచ్ఛ భారత్ మిషన్ టీం సభ్యులు ప్రవీణ్, సంపత్ పాల్గొన్నారు.



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న రాజారావు

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి



రిబ్బన్ కట్‌చేసి గుడిసెలను ప్రారంభిస్తున్న చక్రపాణి

ఐనవోలు: మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు ఏర్పరుచుకొని ఉంటున్న దళితులకు పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటాపురంలో పేదలు వేసుకున్న గుడిసెలను ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కేంద్రం రూ. 10లక్షలు, రాష్ట్రం రూ.5 లక్షల వ్యయంతో పేదలకు ఇళ్లు కట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాడబోయిన లింగయ్య, గబ్బెట రాంకుమార్, బేకరి మోహన్‌రావు, ఉప్పలయ్య, నర్సయ్య, పోచమ్మ, ఎల్లమ్మ, మాణిక్యం, ఆనందం, కుమార్, సృజన, ఎల్లమ్మ, రాజమణి, సలీం తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి జన్మదినం

ఎల్కతుర్తి: హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి జన్మదినాన్ని కాంగ్రెస్ నాయకులు బుధవారం నిర్వహించారు. ముల్కనూర్‌లోని ఆయన స్వగృహంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, చందు, మల్లారెడ్డి, రవి, కేతిరి లక్ష్మారెడ్డి, రామచంద్రం, వెంకట్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్, సుదర్శన్ రెడ్డి ఆదరి రవి పాల్గొన్నారు. మండల కేంద్రంలో నాయకులు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంతాజీ, టీపీసీసీ సభ్యుడు అశోక్‌రెడ్డి కేక్‌కట్ చేసి ప్రవీణ్‌రెడ్డికి తినిపించారు. ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ రాముడు, మహేందర్, సుమన్ గౌడ్, మహేందర్, రమేష్‌బాబు, శ్రీకాంత్, రత్నాకర్, రమేష్, నరేష్, చందర్‌రావు, రాజు పాల్గొన్నారు.



ముల్కనూర్‌లో కేక్‌కట్ చేస్తున్న ప్రవీణ్‌రెడ్డి

తూము పనులు వేగవంతంగా చేపట్టాలి

పరకాల: వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా దామెర చెరువు తూము పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి ఇరిగేషన్ అధికారులను కోరారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి దామెర చెరువు తూము కాల్వ పనులను బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, దళితబంధు కమిటీ చైర్మన్ రామకృష్ణ, ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, ఏఈ విన్సెంట్‌బాబు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తూమును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

నోట్ పుస్తకాల అందజేత



దాతలు అందించిన నోట్‌బుక్స్‌తో విద్యార్థులు

ఐనవోలు: మండలంలోని సింగారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ముక్కెర అనిల్‌రెడ్డి నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయనకు హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చల్మారెడ్డి, పద్మ, సురేష్‌రెడ్డి, శ్రీనివాస్‌లు మరో 80 మంది విద్యార్థులకు 700 నోట్‌బక్కులు, పెన్నులు, తదితర వస్తువులను అందించినట్లు పాఠశాల హెచ్‌ఎంలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేరీ ఫాతిమా, రామకృష్ణరెడ్డి, మమత, ప్రశాంత్, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు నెలల్లో పనులు పూర్తిచేయాలి

హసన్‌పర్తి: కొత్తగా చేపడుతున్న పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను కూడా రెండు నెలల్లో పూర్తిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు. హసన్‌పర్తి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో చింతగట్టు క్యాంప్ సమీపంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. హసన్‌పర్తి, నాగారం సబ్‌స్టేషన్ల పరిధిలోని సమస్యలపై ఎమ్మెల్యేకు నివేదించారు. హసన్‌పర్తి మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు సునీత, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మేకల భగనవాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

యూబ్లడ్ యాప్‌తో రోగికి మేలు

ఎంజీఎం: ప్రాణాపాయస్థితిలో ఉండి, రక్తం అందక ఇబ్బందులు పడుతున్న వారికి యూబ్లడ్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని యాప్ సభ్యుడు చిలువేరు శంకర్ తెలిపారు. యూబ్లడ్ యాప్‌పై జిల్లా వైదారోగ్యశాఖ కార్యాలయంలో వైద్యులకు బుధవారం అవగాహన కల్పించారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

హన్మకొండ: అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త జీపు యాత్రకు బుధవారం స్వాగతం పలికింది. ఈ సందర్భంగా నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో జరిగిన సమావేశంలో జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కాసు మాధవి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సునీత, వెంకటమ్మ పాల్గొన్నారు.

మోకాళ్లపై మెట్లెక్కిన చల్లా అభిమాని

దామెర: త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విజయం సాధించాలని కోరుకుంటూ తిరుమల తిరుపతి స్వామివారి మెట్లను మోకాళ్లపై ఎక్కి ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు ఓ అభిమాని. మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన దుర్శెట్టి రమేష్ బుధవారం తెల్లవారుజామున తిరుపతి దేవస్థానికి చేరుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపొందాలని మొకాళ్లపై నడుచుకుంటూ తిరుమలకు చేరుకున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని మూడోసారి పరకాల ఎమ్మెల్యేగా ధర్మారెడ్డి విజయం సాధించి మంత్రి పదవి వరించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండల యువజన విభాగం అధ్యక్షుడు మెంతుల రాజు, నాయకులు చిన్నబోయిన రవీందర్, చిరంజీవి, మోరి నాగరాజు తదితరులు ఉన్నారు.



మోకాళ్లపై తిరుమల మెట్లు ఎక్కుతున్న రమేష్

విద్యార్థుల చేరికపై దృష్టి పెట్టండి

మడికొండ: పాఠశాలల్లో విద్యార్థుల చేరికలపై దృష్టి పెట్టాలని మడికొండ జెడ్పీటీసీ, మండల పరిషత్ పాఠశాలల హెచ్‌లు సంధ్యారాణి, మల్లారెడ్డిలకు హనుమకొండ మొబిలైజేషన్ అధికారి రాధ సూచించారు. మడికొండలోని పాఠశాలలను ఆమె బుధవారం సందర్శించారు. నూతన విద్యా సంవత్సరం సందర్భంగా విద్యార్థుల నమోదు, హాజరు శాతం, పాఠశాల భౌతిక వనరులపై ఇరువురు ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం రాధ మాట్లాడుతూ బడీడు, బడి బయటి పిల్లలు పాఠశాలల్లో నమోదయ్యే విధంగా చూడాలని కోరారు. ఎంపీపీఎస్‌కు ప్రత్యేకంగా మానసిక వికలాంగుల కోసం యశోద అనే ఉపాధ్యాయురాలిని నియమించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోమల్‌రెడ్డి, మన్నె చంద్రయ్య, రాజేశ్వరి, గ్రామస్తులు పెండ్లి కృష్ణమూర్తి, నాగరాజు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులతో చర్చిస్తున్న అధికారి రాధ

రైతులకు న్యాయం చేయాలి

వరంగల్ లీగల్: బాధిత రైతులకు న్యాయం చేయాలని సంగెం మండలంలోని గవిచర్లకు చెందిన 40మంది రైతులు కోరారు. ఈమేరకు వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఉపేందర్‌రావుకు బుధవారం వినతిపత్రం అందించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న పెన్షనర్స్, జేఏసీ నాయకులు

హన్మకొండ అర్బన్: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ ఎదుట పెన్షనర్లు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ రెండవ పీఆర్సీని వెంటనే ఏర్పాటు చేసి జూలై 1నుంచి మధ్యంతర భృతిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.లక్ష్మయ్య, కృష్ణప్రసాద్, టి.సుభాకర్‌రెడ్డి, సూర్యనారాయణ, కృష్ణమూర్తి, రాజేంద్రబాబు, భరత్‌రెడ్డి, వివేక్, మన్నయ్య, పుల్లయ్య, జ్ఞానేశ్వర్, అరుణ, సత్యనారాయణ, రంగయ్య, నర్సింహారావు, సీతారాం, హరికుమారి పాల్గొన్నారు.

హుషారుగా ఆషాఢమాసం వనభోజనాలు



వనభోజనాలకు వెళ్తున్న గ్రామస్తులు

శాయంపేట : తొలి ఏకాదశి సందర్భంగా ఆషాఢమాసపు పసరిక వన భోజనాలకు మండలంలోని పెద్దకోడెపాక గ్రామ ప్రజలు హుషారుగా తరలివెళ్లారు. వర్షాలు సమృద్ధిగా పడడం, వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో అందరూ సుభిక్షంగా ఉండాలని, పంటలు పండాలని, పసరిక వనభోజనాలకు వెళ్తుండడం అనవాయితీగా వస్తోందని వారు తెలిపారు.

క్లుప్తంగా

సౌండ్‌సిస్టం అందజేత



సౌండ్‌సిస్టం అందజేస్తున్న ప్రమోద్

ధర్మసాగర్(వేలేరు): మండలంలోని పీచర గ్రామంలో గల సెయింట్ ఆంథోని చర్చికు అదే గ్రామానికి చెందిన రఘునాయకుల ప్రమోద్‌రెడ్డి తన తండ్రి రాజిరెడ్డి జ్ఞాపకార్థం సౌండ్‌సిస్టం అందించారు. రూ. 20 వేల విలువగల సౌండ్ సిస్టం బుధవారం చర్చి పాస్టర్‌కు అందించారు. సెయింట్ ఆంథోని చర్చికు వచ్చే భక్తులు సౌండ్ సిస్టంను వినియోగించుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో వేలేరు మండలంలోని అన్ని గ్రామాల్లో తన తండ్రి పేరుతో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్, గాజుల సంపత్, శ్రీరాముల విజయ్, ఉప్పుల శ్రీధర్‌రెడ్డి, శరత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు మానుకోవాలి



మాట్లాడుతున్న కుమారస్వామి

ఆత్మకూరు: తెలంగాణ ఉద్యమకారులపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, వారికి పార్టీలో సముచిక స్థానం కల్పించి అనేక పదవులు ఇచ్చిన ఘనత ధర్మారెడ్డికే దక్కుతుందని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉద్యమకారులను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమకారులు సైతం ధర్మారెడ్డి వైపే ఉన్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మార్క సుమలత, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక, ఏఎంసీ చైర్మన్ రాధ, పెద్దాపూర్ పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాజస్వామి, అక్కంపేట సర్పంచ్ విజయ, దళితబంధు మండల కోఆర్డినేటర్ సుధాకర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



కిట్లు అందజేస్తున్న సర్పంచ్

శాయంపేట : గర్భిణులకు రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లను అందిస్తుందని సర్పంచ్ ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గల పల్లె దవాఖానలో బుధవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లును ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం రోజిలిన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు సామాజిక తనిఖీ

నడికూడ: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2021–2023 వరకు జరిగిన పనులపై నేడు (శుక్రవారం) సామాజిక తనిఖీ చేపట్టనున్నట్లు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యలయంలో సామాజిక తనిఖి, ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని తెలిపారు.

మహిళల సమస్యలకు పరిష్కార వేదిక 'సఖి'

హన్మకొండ చౌరస్తా: సామాజికంగా, కుటుంబపరంగా మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు న్యాయపరమైన పరిష్కారం చూపెట్టడమే సఖి కేంద్రం ముఖ్య ఉద్దేశమని సఖి కేస్ వర్కర్ వినీల అన్నారు. మహిళల హక్కులు, పరిష్కార మార్గాలపై హనుమకొండలోని కొత్తూరు కమ్యూనిటీ హాల్‌లో ఆర్పీ, అంగన్‌వాడీ టీచర్లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినీల మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధిత మహిళలు, బాలికలు 0870 - 2452112 లేదా టోల్‌ఫ్రీ నంబర్ 181కు ఫోన్ చేసి రక్షణ పొందాలని కోరారు. కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కేసు

హసన్‌పర్తి: బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కేసులు నమోదవుతాయని కార్పొరేటర్ జక్కుల రజిత హెచ్చరించారు. 55వ డివిజన్ భీమారం అంగన్‌వాడీ కేంద్రంలో డివిజన్ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎనుకున్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సిలువేరు కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలల పరిరక్షణ అధికారి ప్రవీణ్‌కుమార్, ఎస్సై రాజ్‌కుమార్, ఐసీడీఎస్ సోషల్ వర్కర్ సునీత, చైల్డ్‌లైన్ టీమ్ మెంబర్ జగన్, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు పాల్గొన్నారు.